తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
హైదరాబాద్ - రంగారెడ్డి
మేడ్చల్ మల్కాజిగిరి వికారాబాద్
సోమవారం
1 సెప్టెంబర్ 2025
Follow :

# కొత్త కార్డులకు సన్నబియ్యం




## కొత్త రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభం

- సెప్టెంబర్ నుంచి సన్న బియ్యం అందుబాటు
- హైదరాబాద్, వికారాబాద్‌లో వేగవంతమైన అమలు
- రంగారెడ్డి, మేడ్చల్‌లో లబ్ధిదారుల సంతోషం
- ప్రభుత్వ సంక్షేమంలో కొత్త అడుగు

హైదరాబాద్ (జనంసాక్షి) :
తెలంగాణ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీని విస్తరిస్తూ హైదరాబాద్, వికారాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు సెప్టెంబర్ 1 నుంచి సరఫరా ప్రారంభించింది. దీర్ఘకాలంగా కొత్త రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న పేదలు, మధ్యతరగతి కుటుంబాలు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా రేషన్ దుకాణాల్లో సన్న బియ్యం అందుబాటులోకి వచ్చింది. ఈ ఏడాది ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీ మొదలైనప్పటికీ, కొత్త కార్డులకు ఇప్పుడు పూర్తి స్థాయిలో అమలు జరుగుతోంది. ప్రస్తుతం 3.15 కోట్ల మంది లబ్ధిదారులు పబ్లిక్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్ (పీడీఎస్) ద్వారా సన్న బియ్యం పొందుతున్నారు. ప్రతి వ్యక్తికి నెలకు 6 కిలోల ఉచిత సన్న బియ్యం అందజేస్తున్నారు, ఇది కుటుంబానికి నెలకు రూ.1200 విలువైనది. హైదరాబాద్‌లో 93 శాతం రేషన్ కార్డుదారులు సన్న బియ్యం పొందుతున్నారు. జూలై 14 నుంచి కొత్త కార్డుల జారీ వేగవంతమై, హైదరాబాద్‌లో 1 లక్షకు పైగా కార్డులు అందజేశారు. వికారాబాద్ జిల్లా గ్రామీణ ప్రాంతాల్లో పంపిణీ వేగంగా సాగుతోంది, అక్కడి లబ్ధిదారులు దశాబ్దంగా ఈ అవకాశం కోసం ఎదురుచూశారు. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోనూ కొత్త కార్డులు అందించి, సన్న బియ్యం సరఫరా చేస్తున్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూలైలో 5.61 లక్షల కొత్త రేషన్ కార్డులను ప్రారంభించగా, 26 లక్షల మంది కొత్త లబ్ధిదారులు చేరారు. రాష్ట్రంలో 80 శాతం మంది ఉచిత సన్న బియ్యం పొందుతున్నారు.

రాష్ట్రంలో 96 లక్షల యాక్టివ్ రేషన్ కార్డులు ఉండగా, కొత్తవి చేరడంతో మరిన్ని కుటుంబాలు లాభపడనున్నాయి. లబ్ధిదారులు ఆధార్ లేదా ఇతర ధ్రువపత్రాలతో రేషన్ దుకాణాల్లో బియ్యం పొందవచ్చు. ఈ పథకం ఆహార భద్రతను బలోపేతం చేస్తూ, సామాజిక న్యాయాన్ని సాధిస్తోంది. ఆగస్టులో హైదరాబాద్‌లో కొన్ని ప్రాంతాల్లో గందరగోళం ఏర్పడినప్పటికీ, ప్రస్తుతం పంపిణీ స్థిరపడింది. వికారాబాద్, రంగారెడ్డిలో వన మహోత్సవంతో రేషన్ పంపిణీని సమన్వయం చేశారు. మేడ్చల్‌లో డిజిటల్ సాంకేతికతతో పంపిణీ సమర్థవంతమైంది. ఈ పథకం ద్వారా పేదల జీవన ప్రమాణాలు మెరుగుపడతాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మరిన్ని సంక్షేమ కార్యక్రమాలను ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది.

*ఈ పథకం కోసం ప్రభుత్వం సంవత్సరానికి రూ.10,600 కోట్లు వెచ్చిస్తోంది. ఉగాది నుంచి ఈ కార్యక్రమం మొదలై, జూన్‌లో వర్షాకాలం కారణంగా మూడు నెలల కోటాను ముందుగానే అందజేశారు. హైదరాబాద్‌లో రేషన్ దుకాణాల్లో నెట్‌వర్క్ సమస్యలు సవరించబడి, పంపిణీ సాఫీగా సాగుతోంది. వికారాబాద్‌లో గ్రామీణ లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేస్తూ, "దశాబ్దంగా ఎదురుచూసిన మా కల నెరవేరింది" అని తెలిపారు. రంగారెడ్డి జిల్లాలో కొత్త కార్డుల పంపిణీ పూర్తిచేసి, సన్న బియ్యం సరఫరా సెప్టెంబర్ నుంచి పూర్తి స్థాయిలో జరుగుతోంది. మేడ్చల్‌లో డిజిటల్ వ్యవస్థలతో పంపిణీ వేగవంతమైంది. సివిల్ సప్లైస్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఈ పథకాన్ని సంక్షేమంలో కొత్త మైలురాయిగా అభివర్ణించారు.*



# వెంకటాపురం డివిజన్‌లో కల్వర్టు పనుల ముగింపు

### కాంగ్రెస్ నేతల సంబరాలు

**అల్వాల్,ఆగస్ట్ 31(జనంసాక్షి):** వెంకటాపురం డివిజన్‌లో కల్వర్టు పనులు పూర్తవడంతో రాకపోకలు సజావుగా సాగుతున్నాయి. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు ఆనందం వ్యక్తం చేస్తూ మిఠాయిలు పంచుకున్నారు. డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు టీ.వి. భాస్కర్ మాట్లాడుతూ, మైనంపల్లి హనుమంతరావు చొరవతో పనులు తక్కువ సమయంలో పూర్తి కావడంతో ప్రజలకు రహదారి సౌకర్యం అందుబాటులోకి వచ్చిందన్నారు. కార్యక్రమంలో ఏబ్లాక్ అధ్యక్షుడు నిమ్మ అశోక్ రెడ్డి, సీనియర్ నాయకులు కృష్ణ గౌడ్, కిట్టు, సంజీవ్ కుమార్, మల్లెల శివసాయికుమార్, బి.ఎన్. రమేష్, జ్యోతిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరా పార్కు మహాధర్నాకు ఉపాధ్యాయులు తరలిరావాలి

### పిఆర్టియు మండల అధ్యక్షుడు అనిల్ కుమార్,మండల ప్రధాన కార్యదర్శి శశిధర్

**బొంరాస్ పేట, ఆగస్టు 31 (జనం సాక్షి):** పిఆర్టియు శాఖ పిలుపుమేరకు హైదరాబాదు లోని ఇందిరాపార్క్ వద్ద సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నిర్వహించనున్న మహాధర్నా కార్యక్రమానికి సోమవారం మండల పరిధిలోని ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలిరావాలని మండల అధ్యక్షుడు అనిల్ కుమార్, మండల ప్రధాన కార్యదర్శి శశిధర్ ఒక ప్రకటనలో తెలిపారు.సిపిఎస్ అంతం పిఆర్టియు పంతం అనే నినాదంతో మహాధర్నా కార్యక్రమం ఉంటుందన్నారు.




### ఘట్కేసర్ రెడ్డి సంఘం అధ్యక్షుడిగా

# చందుపట్ల వెంకటరెడ్డి ఎన్నిక

**ఘట్కేసర్ ఆగస్టు, 31 (జనం సాక్షి) :** మేడ్చల్ జిల్లా, ఘట్కేసర్ పురపాలక సంఘం పరిధిలోని ఘట్కేసర్ రెడ్డి సంఘం ఎన్నికలు నిర్వహిచడం జరిగింది. ఎన్నికల అధికారి కొమ్మిడి రాఘవరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ఎన్నికల్లో 182 ఓట్ల మెజారిటీతో అధ్యక్షుడిగా ఎన్నికైన చందుపట్ల వెంకటరెడ్డి, జనరల్ సెక్రెటరీగా కొమ్మిడి శివప్రసాద్ రెడ్డి, జాయింట్ సెక్రెటరీగా కంభం లక్ష్మారెడ్డి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ధ్రువీకరించి తెలియజేశారు. నూతన అధ్యక్షునిగా ఎన్నికైన చందుపట్ల వెంకటరెడ్డి మాట్లాడుతూ.. ఎలాంటి పక్షపాతం లేకుండా రెడ్డి సంఘం అభివృద్ధి కొరకై అహర్నిశలు పాల్పడతానని సభాముఖంగా తెలియజేశారు. తనకు సహకరించి, తనపై నమ్మకం ఉంచి ఓట్లు వేసి గెలిపించిన ప్రతి రెడ్డి కుటుంబ సభ్యులందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమానికి రెడ్డి సంఘం సభ్యులు తధితరులు పాల్గొన్నారు.





# సీజన్ ఇబ్బందులపై "స్కై" స్పందన

హైదరాబాద్ (జనంసాక్షి) :
హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన ఫుట్ పాత్ జీవనాధారంగా జీవనం సాగిస్తున్న నిరాశ్రయులు, నిరుపేదలు, సంచార జాతుల వారికి దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసినట్టు స్కై ఫౌండేషన్ తెలిపింది.

మారిన వాతావరణంగా సీజనల్ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఔషధాలను అందించి, ప్రమాదాల బారినపడిన క్షతగాత్రులకు ప్రథమ చికిత్సను అందించామనీ తెలిపింది. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్. వై. సంజీవ కుమార్, ఉపాధ్యక్షురాలు ఓ.పావని, సేవ సభ్యులు పాల్గొన్నారు.

## అన్నదానంతో భక్తి భావం పెరుగుతుంది

- దోమ బిఆర్ఎస్ మాజీ ప్రజాప్రతినిధులు



**దోమ ఆగస్ట్ 31 (జనంసాక్షి):** గణేష్ మండపాల దగ్గర అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తే ప్రజల్లో భక్తి భావం పెరుగుతుందని దోమ మండల మాజీ ప్రజాప్రతినిధులు కె.రాజిరెడ్డి, బోయిని లక్ష్మయ్య, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ గౌడ్‌లు అన్నారు.దోమ గ్రామ పంచాయతి తొమ్మిదో వార్డ్ మాజీ సభ్యులు బండి సాయిలు,కాలనీ యువకుల పిలుపు మేరకు తొమ్మిదో వార్డ్ లోనీ వినాయక మండపం దగ్గర నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో పాల్గొని స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించి అన్నదానంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు ఈరారం వెంకటయ్య,యువకులు కొల్లూర్ చక్రదర్ రెడ్డి,కుమ్మరి దస్తగిరి,చిలుకమూరి నరేష్, హనుమంతు, దస్తయ్య,యాదయ్య, నిర్వాహకులు,యువకులుపాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

- 2002-2003 బ్యాచ్ పూర్వపు స్నేహితులు సహాయం
- పూర్వపు విద్యార్థులను అభినందించిన విశ్రాంత ఉపాధ్యాయులు సి.బిచ్చిరెడ్డి



**దోమ ఆగస్ట్ 31 (జనంసాక్షి):** మండల పరిధిలోని లింగన్ పల్లి గ్రామానికి చెందిన బల్ల.మొగులయ్య తల్లి బల్ల నర్సమ్మ అనారోగ్యంతో మరణించింది. మరణించిన విషయం తెలుసుకొన్న 2002-2003 బ్యాచ్ పదవ తరగతి పూర్వపు స్నేహితులు వెళ్లి బల్ల మొగులయ్యను పరామర్శించి 5,000 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు.మరణించిన విషయం తీసుకొని తోటి స్నేహితునీకి అండగా ఉంటూ సహాయం చేయడన్ని పూర్వపు విద్యార్థులను పూర్వపు విశ్రాంత ఉపాధ్యాయులు సి బిచ్చిరెడ్డి విద్యార్థులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పూర్వపు స్నేహితులు మాజీ కో అప్షన్ సభ్యులు ఖాజాపాషా,శ్రవణ్ కుమార్ రెడ్డి,కావాలి శ్రీనివాస్ యాదవ్,దోమ మాజీ వార్డు సభ్యులు డప్పు రమేష్,గ్రామస్తులు మొగులయ్య పాల్గొన్నారు.

## బోడుప్పల్‌లోని శివపురి కాలనీ రోడ్డు నెంబర్ 3లో అన్నదాన వితరణ



**బోడుప్పల్ ఆగస్ట్ 31 (జనంసాక్షి):** వినాయకుడి నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా బోడుప్పల్ కార్పొరేషన్ శివపురి కాలనీ రోడ్డు నెంబర్ 3 లో ఎర్పాటు చేసుకున్న వినాయకుని వద్ద అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. సుమారు 500 మంది భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. అన్నదానం కార్యక్రమం అన్నదాతలు విజయలక్ష్మి ,ఉదయ్ క్రిష్ణ హరి పుష్ప చారి ,తిరుపతి రెడ్డి ,బట్టు కుటుంబ సభ్యులు, రాము ,శంకర్‌లు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడు తూ వినాయక నవరాత్రి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కాలనీ వాసులు ప్రదీప్ కుమార్ ,బాబ్జీ ,వడ్డేమాను లక్ష్మణ్ ,ప్రమోద్ ,వినోద్ ఉదయ్ కృష్ణ తిరుపతి రెడ్డి హరి పుష్ప చారి, గౌతమ్ ,రోహిత్ , శంకర్ గౌడ్ రాము వెంకట్ రెడ్డి శ్యామ్, దివ్య ,సుకన్య, విజయలక్ష్మి అంజలి అనూష దీప, సువర్ణ, పాల్గొన్నారు.

# వికారాబాద్‌లో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం

- దేశ ప్రధాని మోదీపై రాహుల్ గాంధీ వ్యాఖ్యలు అవివేకమైనవి
- బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి



**వికారాబాద్ ఆగస్టు 31, (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ కొప్పుల రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు మోదీ పై రాహుల్రా గాంధీ వ్యాఖ్యలను నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దగ్ధం చేశామన్నారు, సంస్కృతి సాంప్రదాయాలు విలువలకు మాతృత్వానికి నిలయమైన భారత దేశంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పట్ల విజ్ఞత లేకుండా అనుచిత వ్యాఖ్యలు చేసిన రాహుల్ గాంధీ బాధ్యతారహితంగా మాట్లాడడం కాంగ్రెస్ పార్టీకి విదేశీయ నాయకత్వా భావజాలనికి నిదర్శనమని, ప్రపంచ దేశాలు మోదీ విజన్ ను పొగుడుతుంటే 60 ఏళ్లు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ ప్రజల్లో విశ్వత కోల్పోయి అసమర్థ నాయకత్వంలో కనుమరుగయ్యే రోజులు ఏర్పడ్డాయని అది తట్టుకోలేక మతి భ్రమించి అధికార దాహంతో రాహుల్ గాంధీ విజ్ఞత లేకుండా అవివేకంగా మాట్లాడుతున్నారనీ, తెలంగాణ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి లాంటి వారితో ప్రధాని అయ్యేది లేదు పొయ్యేది లేదని మోదీ పట్ల మరోసారి ఇలాంటి మాటలు పురావృతం అయితే కాంగ్రెస్ పార్టీ నాయకులను బయట తిరగనివ్వమని అన్నారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు, యువ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బాపూజీ నగర్‌లో ఘనంగా గణపతి ఉత్సవాలు

- ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్



**బోడుప్పల్ ఆగస్ట్ 31 (జనంసాక్షి):** పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాపూజీ నగర్ కాలనీలో గణపతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు.ఈ ఉత్సవాలకు ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సుభాష్ నాయక్,సీనియర్ నాయకులు కాటపాక కుమార్,కాలనీ అధ్యక్షుడు బాల్దె వెంకటేష్,బండారి యాదగిరిలు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు వడ్డించారు.ఈ సందర్భంగా సుభాష్ నాయక్ మాట్లాడుతూ కాలనీవాసులందరు భక్తితో పాటు ఐక్యమత్యాన్ని చాటడం అభినందించదగిన విషయమని అన్నారు.ప్రతి సంవత్సరం అంగరంగ వైభవంగా ఉత్సవాలు నిర్వహించి మమ్మల్ని ఆహ్వానించడం చాల సంతోషంగా ఉందని ఇలాగే మన సంస్కృతి సంప్రదాయాలను పిల్లలకు అలవాటు చేయాలని సూచించారు.కాలనీ అధ్యక్షుడు బాల్దె వెంకటేష్ మాట్లాడుతూ అయిదు రోజుల పాటు ఘనంగా పూజలు నిర్వహించి అన్నప్రసాదాలు నిర్వహించాము.ప్రతి సంవత్సరం కాలనీవాసులందరం వినాయక చవితి ఉత్సవాలు నిర్వహిస్తూ పిల్లలు పెద్దలందరం కలిసి వివిద కార్యక్రమాలు నిర్వహించుకోవడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాలనీ ప్రదాన కార్యదర్శి రాజయ్య,కోశాదికారి కన్నె ఉపెందర్,ఉపాధ్యక్షుడు కిష్టయ్య,కాలనీ వాసులు ననుబోతు రాము యాదవ్,జూపల్లి యాదగిరి,సామల రఘు, శ్రీరాముల బాబు,కాటి ఆంజనేయులు,బండారి యాదగిరి,అనిత, జి.రమేష్, విష్ణు,నిమ్మల మల్లేష్, సయ్యద్,శ్యామల్ కుమార్,రాము నాయక్,విష్ణు యాదమ్మ,చిక్కుడు లక్ష్మీ,కన్నె మానస,నవనీత,వసంత, మౌనిక పాల్గొన్నారు.

## గణేష్ మండపాలలో ప్రత్యేక పూజల్లో పాల్గొన్న కొలన్ హనుమంత రెడ్డి



**నిజాంపేట్ ఆగస్టు 31(జనంసాక్షి):** కుతుబుల్లాపూర్ నియోజకవర్గ నిజాంపేట్ ము న్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పలు గణేష్ మండపాలలో ఆదివారం ప్రత్యేక పూజలలో కుతుబుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, కాం గ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస్ రెడ్డి , లీడర్, ఎమ్మెల్ ఎన్ఎంసి అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి హాజరై పూజలు నిర్వహించారు. నిజాంపేట్ లోని పలు వినాయకుని మండపాలలో ప్రధానంగా నిజాంపేట్ పాత గ్రామపం చాయతీ వద్ద, జర్నలిస్ట్ కాలనీ మారుతి అలెక్స్ అపార్ట్మెంట్స్ వద్ద మరియు కొలన్ నారాయణ రెడ్డి కాలనీ వద్ద ఘనంగా జరిగిన ప్రత్యేక పూజలో పాల్గొని అనంతరం అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీ వాసులు భక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, కాలనీవాసులుభక్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## నిమజ్జన కార్యక్రమంకు క్రేన్లు భారికేట్ల ఏర్పాట్లను పరిశీలించిన కమిషనర్



**నిజాంపేట్ ఆగస్టు 31(జనంసాక్షి):** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధిలో గల చెరువుల వద్ద గణేష్ నిమజ్జనంలో భాగంగా క్రేన్లు, భారీకేట్ల ఏర్పాట్లను ఆదివారం వారి పేర్లు, కమిషనర్ఎన్ వెంకటేశ్వర్ నాయక్ మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. , ముఖ్యంగా దొమ్మర పోచంపల్లిలోని కుడికుంట చెరువును వద్ద ఏర్పాటుచేసిన భారీకేట్లు క్రేన్లను పరిశీలించినారు అదేవిధంగా అందరికి సూచనలు ఇవ్వడం జరిగింది, బరంపేటలోని పెద్ద చెరువు వద్ద ఏర్పాటు చేసిన నిమజ్జన కార్యక్ర మాలను పరిశీలించినారు, అదేవిధంగా మల్లంపేటలోని కత్వ చెరువు, దుండిగల్ లోని పెద్ద చెరువు, గాగిలాపూర్‌లోని కోతినారు చెరువు , శంభుపూర్ లోని సాకిన్ చెరువుల వద్ద నిమజ్జనా కార్యక్ర మాలను పరిశీలించారు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## అన్నదాన కార్యక్రమాలలో పాల్గొన్న కార్పొరేటర్ కొలుకుల జగన్



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 31 (జనంసాక్షి) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో పర్యటించి స్థానికంగా నిర్వాహకులు ఏర్పాటుచేసిన గణేష్ మండపాలను సందర్శించుకుని ప్రత్యేక పూజ నిర్వహించారు. అనంతరం మండపాల వద్దనిర్వహించిన అన్నదాన కార్యక్రమాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ అన్ని దానాలలో కెల్లా అన్న ప్రసాదం ఎంతో గొప్పదని అన్నారు. ఎంతో భక్తిశ్రద్ధలతో పూజలు చేసుకోవడమే కాకుండా అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్న నిర్వాహకులకు ఆయన అభినందనలు తెలియజేశారు. నిర్వాహకులు వర్షాకాలం దృష్టిలో పెట్టుకొని మండపాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరా తదితర అంశాలను ఎప్పటికప్పుడు పరీక్షించుకోవాలని అన్నారు. స్థానిక పోలీసులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా బస్తీల నాయకులు, ఆలయాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన అఫ్జల్ ఖాన్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** సీనియర్ ఉద్యమ కారులు కాంగ్రెస్ నాయకులు మహ్మద్ అఫ్జల్ ఖాన్ తూంకుంట లోని మోగుళ్ళ రామక్రిష్ణ రెడ్డి ఫంక్షన్ హాల్ లో జరిగిన పెళ్లి విందు లో పాల్గొన్నారు. అఫ్జల్ ఖాన్ సమీప బంధువు అయిన తుర్కపల్లి కి చెందిన సయ్యద్ జాఫర్ అలీ తనయుడు సయ్యద్ జహంగీర్ అలీ పెళ్లి విందు లో పాల్గొని వధూవరులు సబా ఫిర్దౌస్, జహంగీర్ అలీ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా అఫ్జల్ ఖాన్ వీరిని కలకాలం సుఖసంతోషాలతో ఉండాలని అభిలాషించారు. ఈ పెళ్లి విందు లో అఫ్జల్ ఖాన్ తో పాటు గా ములుగు జహంగీర్, జుబేర్ పాషా, తుర్కపల్లి కి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు వేణుగోపాల్ రెడ్డి, తుర్కపల్లి కి చెందిన నాయకులు జహంగీర్ పాషా, అన్వర్ పాషా, మహ్మద్ నిసార్ అహ్మద్ ఖాన్, ఇస్మాయిల్ ఖాన్, అబ్దుల్ రహీం, మహ్మద్ నజీర్, అబ్దుల్ వహాబ్, తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- పిఆర్టియు టిఎస్ వికారాబాద్ అధ్యక్షులు చక్రాల కేదార్ నాథ్



**వికారాబాద్ ఆగస్టు 31, (జనంసాక్షి):** కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగుల జీవితం గందరగోళంగా మారుతున్నదని, పాత పెన్షన్ విధానాన్ని అమలు చేస్తేనే ఉద్యోగులకు మేలు జరుగుతుందనీ పిఆర్టియు టీఎస్ వికారాబాద్ యూనియన్ మండల శాఖ అధ్యక్షులు చక్రాల కేదార్ నాథ్ ఓ ప్రకటనలో తెలిపారు, కొత్త పెన్షన్ విధానాన్ని పిఆర్టియు మొదటి నుండి వ్యతిరేకిస్తుందని రద్దు చేసేంతవరకు పిఆర్టియు పోరాడుతూనే ఉంటుం దన్నారు, కొత్త పెన్షన్ విధానంతో ఉద్యోగ జీవితం ముగిసిన తరువాత భరోసా లేకుండ పోయిందని ప్రతి ప్రభుత్వ ఉద్యోగి తన యువతను దేశసేవకు అంకితం చేస్తాడు. అయితే పదవీ విరమణ అనంతరం జీవ న భద్రతగా పనిచేసే పెన్షన్ లేకుండా చేయడం అన్యాయమే. పెన్షన్ అన్నది ఒక ఉద్యోగికి కలిగిన హక్కు – అది దయాదక్షిణ్యం కాదని సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం మిగతా రాష్ట్రాల్లో మాదిరిగా పాత పెన్షన్ విధానమే అమలు చేయాలని లేని పక్షంలో పిఆర్టియు ఆధ్వర్యంలో ఆందోళన పోరాట కార్యక్రమాలు చేస్తామన్నారు.

## కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా గణేష్ నిమజ్జన వేడుకలు

- జిల్లా ప్రజలు సుభిక్షంగా ఉండాలని పూజలు



**వికారాబాద్ ఆగస్టు 31,(జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నాల్గవ తరగతి ఉద్యోగుల ఆధ్వర్యంలో కొలువుదీరిన గణపయ్య ఐదు రోజుల పాటు ఘనంగా పూజలు అందుకున్నారు, ఐదవ రోజు అన్నదాన కార్యక్రమం అనంతరం గణేష్ నిమజ్జనం చేశారు, జిల్లా సమీకృత కార్యాలయం ఏర్పాటు అయినా నాలుగు సంవత్సరాల నుండి జిల్లా ప్రజలందరూ సుభిక్షంగా సుఖ శాంతులతో ఉండాలని, ఉద్యోగులందరూ పరస్పర సహకారంతో పాలన వ్యవస్థ చక్కగా నడవాలని భగవంతున్ని వేడుకున్నారూ, 4 వ తరగతి ఉద్యోగులు హైర్ వెహికల్ డ్రైవర్ యూనియన్ రమేష్ గౌడ్, బాలకృష్ణ, హనుమంతు, హరేంద్రరెడ్డి, వేలంపాటలో లడ్డు కైవసం చేసుకున్నారు, అనిల్ కలశం పొందారు, ఈ కార్యక్రమంలో సతీష్, శ్రీకాంత్, శారద, విజయ్, కాశినాథ్, సత్యనారాయణ, చాంద్ పాషా, మధు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి

- తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్



**కొడంగల్, ఆగస్టు 31(జనంసాక్షి):** ప్రతి ఉద్యోగికీ పదవీ విరమణ తప్పనిసరి అని కొడంగల్ పట్టణ కేంద్రంలో పాత కొడంగల్ మూడవ వార్డు తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ నాయక్ అన్నారు. పాత కొడంగల్ లో ఉన్న గిరిజన గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ఆదివారం పదవి విరమణ పొందారు. ఈ సమావేశానికి కౌన్సిలర్ శంకర్ నాయక్ హాజరై పూలదండ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా శంకర్ నాయక్ మాట్లాడుతూ ప్రిన్సిపాల్ చేసిన విద్యార్థులకు చేసిన సేవలను గుర్తిస్తూ ఆయురారోగ్యాలతో ఉండాలని భగవంతుని ఆశీస్సులు కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సూర్య నాయక్, దత్తు తదితరులు పాల్గొన్నారు.

## ప్రీ ప్రైమరీ పాఠశాలలో పిల్లలను చేర్పించండి

- మండల విద్యాధికారి మల్లయ్య



**మొయినాబాద్ ఆగస్టు 31(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూత నంగా ప్రవేశపెట్టిన ప్రీ ప్రైమరీ పాఠశాలలలో పిల్లలను చేర్పించాలని మండల విద్యాధికారి మల్లయ్య పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... మొయినాబాద్ మండల పరిధిలోని శ్రీరామ్ నగర్, నాగిరెడ్డి గూడెం, కేతిరెడ్డి పల్లి, తోల్కట్ట ప్రాథమిక పాఠశాలలను ప్రీ ప్రైమరీ పాఠశాలలకు ఎంపిక చేసిందన్నారు. నాణ్యమైన విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఎంపిక చేసిందన్నారు. కావున నాలుగేళ్లు, ఆపై వయస్సు గల విద్యార్థిని , విద్యార్థులు అందరూ ఈ ప్రైమరీలో అడ్మిషన్ పొందడానికి అర్హులన్నారు. అదేవిధంగా పాఠశాలల్లో ప్రైమరీ ఇన్స్ట్రక్టర్ (10ం2) , ఆయాల (7వ తరగతి) నియామకం కొరకు 30వ తేదీ నుంచి వచ్చేనెల 6వ తేదీ వరకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. మిగతా సమాచారం కొరకు మండల విద్యాశాఖ కార్యాలయంను సంప్రదించాలని కోరారు.

## పసుపులేటి నాగేందర్ కు పదవి విరమణ సన్మానం




**హయత్ నగర్ ఆగస్టు 31 (జనంసాక్షి):** న్యూ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లో గత 28 సంవత్సరాలుగా వివిధ స్థాయిలలో సేవలు అందిస్తూ పదవి విరమణ పొందుతున్న పసుపులేటి నాగేందర్ కు ఎల్బీనగర్ బ్రాంచ్ మేనేజర్ ఘనంగా వీడ్కోలు పలికి, కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విరమణ అనేది పదవికి మాత్రమే వయసుకు కాదని వారు పేర్కొన్నారు. అంచలంచలిగా కింది స్థాయి నుంచి ఒక అసిస్టెంట్ స్థాయి వరకు సేవలందించిన నాగేందర్ కి వారు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా పసుపులేటి నాగేందర్ మాట్లాడుతూ గత 28 సంవత్సరాలుగా తన శక్తి మేరకు నాకు అప్పజెప్పిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించానని వారు అన్నారు. వివిధ స్థాయిలలో నాతోపాటు పనిచేసిన సహ ఉద్యోగులకు, సిబ్బందికి, ఏజెంట్ మిత్రులకు, బంధు మిత్రులందరికీ నా యొక్క అభినందనలు తెలియజేస్తున్నాను. నేను పదవి విరమణ పొందిననా నా సేవలను పేద ప్రజల కోసం కేటాయిస్తానని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు.ఈ కార్యక్రమం లో ప్రవీణ్ కుమార్, ప్రదీప్, హర్షవర్ధన్, రోహిత్ కుమార్, సత్యనారాయణ, నాగ లక్ష్మయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సహాయం అందించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్



**దోమ ఆగస్ట్ 31 (జనంసాక్షి):** వికారాబాద్ జిల్లా దోమ మండల పరిధిలోని ఐనాపూర్ గ్రామానికీ చెందిన సరగళ్ల సాయిలు అనరోగ్యంతో బాధ పడుతున్నాడని తెలుసుకొని ఇంటికి వెళ్లి పరామర్శించి హాస్పిటల్ తక్షణ అవసరాల ఖర్చుల నిమిత్తం కొరకై ఆర్థిక సహాయం అందించిన సమాజ సేవకులు భాస్కర్ గౌడ్, సమాజ సేవకులు భాస్కర్ గౌడ్ మాట్లాడుతు అధైర్యపడవద్దు అని నిమ్సలో చేరమని అన్నారు.పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డితో మాట్లాడి ఎల్ఓసి మంజురి చేపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో నల్ల సాయిలు, ఎర్ర రాములు, పొట్ట అంజిలయ్య, పొట్ట బసంతయ్య, పొట్ట చెంద్రయ్య, పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కు పుట్టగతు లుండవు

- ఎంసి పల్లి బీజేపీ అధ్యక్షులు నరేందర్ గౌడ్



**శామీర్ పేట్ (జనంసాక్షి):** మూడు చింతలపల్లి మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షులు తప్పెట్ల నరేందర్ గౌడ్ ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వారి తల్లి పై అను చిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా ఆదివారం రోజు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షులు నంద్యాల శ్రీనివాస్, ఎస్టీ మోర్చా జిల్లా అధ్యక్షులు సుధాకర్ నాయక్, మున్సిపాలిటీ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి, ఉపాధ్యక్షులు పరమేష్ గౌడ్, కార్య దర్శి హనుమంతు, జగన్మోహన్ రెడ్డి,సీనియర్ నాయకులు రవీందర్,సుధాకర్, రవీందర్ రెడ్డి, పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేసిన బిజెపి నాయకులు



**కుత్బుల్లాపూర్ ఆగస్టు 31 (జనంసాక్షి) :** భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ అనుచిత వ్యాఖ్యలు నిరసిస్తూ ఆదివారం బిజెపి నాయకులు గాజుల రామారం చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో గాజుల రామారం డివిజన్ కార్పొరేటర్, బిజెపి నాయకులు హాజర య్యారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు, కార్యకర్తలు రాజీవ్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీకి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. అనంతరం కార్పొరేటర్ , బిజెపి నాయకులు రావుల శేషగిరి మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలు మాతృమూర్తి పట్ల ఆయన కు ఉన్న మర్యాదను, విజ్ఞతను తెలియజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల రామాలయం డివిజ న్ బి.జె.పి నాయకులు సాయినాథ్ నేత, ఇంకా జ్ఞానేశ్వర్, జయప్రకాశ్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు సునీల్ పాటిల్, జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి పి శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు నరేష్ గౌడ్, భరత్ కుమార్, శారద, లక్ష్మణ్, శ్రీధర్, వీరాచారి, శ్రీనివాస్ పటేల్, సతీష్, శ్యామల, సంతోష్ రెడ్డి, మార్వాడి సంఘాల నాయకులు పాల్గొన్నారు.